


నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

మంగళవారం 20, ఫిబ్రవరి 2024 | పేజీలు: 04


# ఫోకస్ న్యూస్.. ఎఫెక్ట్..

- ప్రభుత్వ హాస్టల్స్ పాఠశాల ముందు వాహనాలు నిలుపరాదు..
- పెట్రోలింగ్ సమయంలో మద్యం సేవిస్తున్నట్లు తెలిస్తే కేసులు నమోదు చేస్తాం.
- బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి





**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:**

ప్రభుత్వ గిరిజన బాలికల, బాలుర ఆశ్రమ హాస్టల్, మరియు ప్రభుత్వ బాలికల పాఠశాల గేట్ల ముందు వాహనాలు పార్కింగ్ చేస్తూ, రాత్రి సమయంలో ఆకతాయిలు, పార్కింగ్ చేసిన వాహనాల్లో కూర్చొని మద్యం సేవించి కాళీ సీసాలను హాస్టల్, పాఠశాల గేటు ముందు పడేసి, హాస్టల్ విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తున్నారని, అలాంటి వారు పద్ధతి మార్చుకోకపోతే కేసులు నమోదు చేస్తామని ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు. కంటో న్మెంట్ నియోజకవర్గం న్యూ బోయిన్ పల్లి బాపూజి నగర్ లోని ప్రభుత్వ గిరిజన బాల బాలికల ఆశ్రమ హాస్టల్, బాలికల పాఠశాల ప్రాంతంలో "మందు బాబులకు ప్రభుత్వ బాలికల హాస్టల్, పాఠశాలలు అడ్డ" అనే కథనానికి స్పందన. మిగతా 2లో..



# మేడారానికి భక్తుల వెల్లువ..

## సమ్మక్కసారలమ్మను దర్శించుకున్న పొంగులేటి

**ములుగు (నేటి ఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి 19:**

రెండు సంవత్సరాల కొకసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాతర అద్భుతంగా జరుగుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న అనంతరం పొంగులేటి మీడియాతో మాట్లాడారు. 70 రోజుల క్రితం మార్పు కోసం ప్రజల దీవెనతో సమ్మక్క, సారక్క తల్లుల దీవెనలతో తెలంగాణాలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో స్థానిక మంత్రి సీతక్క ఆధ్వర్యంలో కనీ వినీ ఎరుగని రీతిలో జాతర జరుగుతుందని కొనియాడారు. మిగతా 2లో..

# భక్తి శ్రద్ధలతో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి

- సేవాలాల్ గుడి కోసం ఎకరం భూమి
- అచ్చంపేటలో ఘనంగా జయంతి ఉత్సవాలు
- బంజారాలను జాగృతి పరిచిన సేవాలాల్ మహరాజ్
- ఈ ప్రభుత్వం బంజారాల అభివృద్ధికి పెద్దపీట

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి) ఆర్.భరత్-ఫిబ్రవరి 19:**

**నాగర్ కర్నూలు** జిల్లా అచ్చంపేట గిరిజన భవనం దగ్గర సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు నియోజకవర్గంలోని బంజారా లు అందరూ కలిసి ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గంలోని ఉన్నటువంటి ప్రతి తండాల నుంచి తండా పెద్దమనుషులు నాయకులు ఉద్యోగస్తులు యువకులు యువతులు అత్యధికంగా తరలివచ్చి అంగిరేకుల ఫంక్షన్ హాల్ నుండి సేవాలాల్ మహారాజ్ రథయాత్ర ద్వారా గిరిజన భవనం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ ర్యాలీలో గిరిజన సేవా సంఘం ఉద్యోగ సంఘం యువజన సం ఘాలు మరియు బంజారా జాతికి చెందిన వివిధ సంఘాల పెద్దమ నుషులు నాయకులు అత్యధికం గా పాల్గొనడం జరిగినది. మిగతా 2లో..



# ఫోకస్ న్యూస్ ఎఫెక్ట్..

(మొదటిపేజీ తరువాయి..)

గత కొన్నాళ్లుగా మద్యం సేవిస్తూ హల్చల్ చేస్తున్నారని, స్థానికులు మీడియా దృష్టికి తీసుకురావడంతో, అక్కడికి చేరుకున్న మీడియా స్థానిక ప్రజలతో, హాస్టల్ వార్డెన్, పాఠశాల ప్రధానోపాధ్యాయునితో మాట్లాడి పూర్తి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. విషయం తెలుసుకున్న బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి వెంటనే స్పందించి, లేడీస్ హాస్టల్ ను సందర్శించి, ఇక్కడ పార్కింగ్ చేయవద్దని, వాహనదారులకు హెచ్చరించారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వ హాస్టల్, పాఠశాలల ముందు నో పార్కింగ్ బోర్డు పెట్టాలని ఇన్స్పెక్టర్ వార్డెన్ లకు, హెడ్మాస్టర్లకు తెలిపారు. ప్రతిరోజు రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తామని, ఆ సమయంలో ఎవరైనా మద్యం సేవిస్తున్నట్లు తెలిస్తే వారిపై కేసులు వేస్తామని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. పార్కింగ్ చేసిన వాహనాలకు చలాన్లు వేస్తామని, ఎవరైనా మద్యం సేవిస్తున్నట్లు తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలని, ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి పాఠశాల అధికారులకు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# మేడారానికి భక్తుల వెల్లువ..

(మొదటిపేజీ తరువాయి..)

ఇప్పటివరకు దాదాపు 50 లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శనం చేసుకోవడం జరిగిందని, ఒక పక్క అసెంబ్లీ నడుస్తున్న భక్తుల సౌకర్యం కోసం మంత్రి సీతక్క నిత్యం జాతర పనులను పర్యవేక్షిస్తూ అన్ని ఏర్పాట్లు చేశారని, అంటే ప్రభుత్వానికి, ప్రజలు, భక్తుల పట్ల ఎంతో చిత్త శుద్ధి ఉందో తెలుస్తుందని మెచ్చుకున్నారు. గత ప్రభుత్వం మేడారం జాతరకు 75 కోట్లు ఖర్చుపెడితే ఈ ప్రభుత్వం నష్టాలలో ఉన్నా రూ.110 కోట్లు మంజూరు చేసిందని, ఈ నెల 21 నుంచి 26 వరకు ఘనంగా జాతర నిర్వహిస్తున్నామ ని, ఇంకా 2 కోట్ల మంది భక్తులు జాతరకు తరలి రానున్నారని, భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నీ ఏర్పాట్లు చేసిందని తెలిపారు. గత ప్రభుత్వంలో 3వేల బస్సులు నడిపితే, ఈ ప్రభుత్వం లో 6వేల ఆర్టిసి బస్సులు జాతరకు నడుపుతున్నామని, ఎన్నికల హామీలలో చెప్పిన విధంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, జీరో టిక్కెట్టుపై ఇప్పటి వరకు 17 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని స్పష్టం చేశారు. జాతర నిర్వహణకు 16 వేల మంది అధికారులు పనిచేస్తున్నారని, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపి 4 వేల మంది పారిశుధ్య కార్మి కులను నియమించామని, గతం మేడారం జాతరపై అనుభవం ఉన్న ఐదుగురు ఐఎఎస్, ఐపిఎస్ అధికారులను ప్రత్యేక అధికారు లుగా నియమించడం జరిగిందని పొంగులేటి పేర్కొన్నారు. జాతరకు అనుసంధానమయ్యే సుమారు 270 కిలో మీటర్ల రోడ్లు నూతనంగా నిర్మించామని పేర్కొన్నారు. ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని, ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, ప్రజల సౌకర్యార్థం మంచి నీరు, టాయ్ లెట్ లు వేల సంఖ్యలో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. నాలుగు రోజులలో 2 కోట్ల మంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉందని, భక్తులు అధికారులకు సహకరిం చి నిదానంగా దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకోవాలని పొంగులేటి కోరారు. గత ప్రభుత్వంలో నష్టపోయిన కోరికలను రాబోయే 5 సంవత్సరాలలో సిఎం రేవంత్ రెడ్డి సహకారంతో నెర వేరాలని అమ్మవార్లను కోరుకుందామని భక్తులకు పిలుపునిచ్చారు.



## భక్తిశ్రద్ధలతో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్

# మహారాజ్ జయంతి





(మొదటిపేజీ తరువాయి..)

ఈ ర్యాలీ కొనసాగుతున్న తోరణములో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరై ర్యాలీలో బంజారా నాయకులతో ఆటపాటలతో అలరించారు అదేవిధంగా ఈ ర్యాలీలో నడుచుకుంటూ ముందుకు కొనసాగారు. ఏ ర్యాలీ గిరిజన భవనంకు చేరుకున్న తర్వాత అక్కడ ఏర్పాటుచేసిన సేవాలాల్ మహారాజ్ మహా బోగ్ కార్యక్రమంలో పాల్గొని మద్దిమడుగు పీఠాధిపతి జయరాం గురుస్వామి ద్వారా అచ్చంపేట తాలూకా గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ కు నైవేద్యం సమర్పించడం జరిగినది. ఈ నైవేద్య సమర్పణ కార్యక్రమంలో తిరుమల తిరుపతి చిట్లంకుంట గ్రామం దేవస్థాన బాబూజీ హాతిరాం బాబూజీ అదేవిధంగా గురు స్వాములు తులసిరామ్ స్వామి మరియు చందులాల్ బాబోజి కిషన్ బావోజి తదితరులు పాల్గొన్నారు ఈ నైవేద్య సమర్పణ కార్యక్రమంలో జయరాం గురుస్వామి ప్రార్థన చేస్తూ అచ్చంపేట నియోజకవర్గంలోని బంజారా జాతికి చెందిన ప్రజలందరికీ ఎల్లవేళలా శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలనిఅదే విధంగా మరియు నియోజకవర్గ పరిధిలోని ఉన్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయురారోగ్యాలతో స్వామి వారు ఆశీర్వదించాలని ప్రార్థన చేయడం జరిగినది. శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో గిరిజన ఉద్యోగుల,గిరిజన సేవా సంఘం అధ్యక్షులు శంకర్ రాథోడ్ లచ్చు నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ రావడం జరిగినది. ఎమ్మెల్యే డాక్టర్స్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జై అంటూ నినాదాలు చేస్తూ వారి ప్రసంగాన్ని ప్రారంభించడం జరిగినది. బంజరుల కోసం శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అనేక జాగృతి పరిచే కార్యక్రమాలను చేశారని వారిని కొనియాడారు అదేవిధంగా గిరిజనుల జ్యోతికి అభివృద్ధి ఏ విధంగా జరగాలో మరియు మనోధర్యాన్ని కలిగించే విధంగా ఏ విధంగా కలిగి ఉండాల్నో వారు బంజారాల జాతుల కోసం సంచరిస్తూ బంజారా జాగృతి పరచడం జరిగినది అని తెలియజేయడం జరిగినది అదేవిధంగా బంజరులు మరియు ఓ లంబాడ జాతికి చెందినవారు వారు కాకుండా అన్ని కులాల మతాలవారు సేవాలాల్ మహారాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని తెలియజేయడం జరిగినది. మరియు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గం లో సేవాలాల్ మహారాజ్ మరియు మైరమ్మ తల్లి దేవస్థానం కోసం ఒక ఎకరా భూమిని మరియు వారి సొంత నిధులతో 20 లక్షల రూపాయలను విరాళంగా ఇస్తానని తెలియజేస్తూ అదేవిధంగా సేవాలాల్ మహారాజ్ కోసం విరాళాల కోసం నేను కూడా ముందుండి దేవస్థానము రెండు నుంచి మూడు కోట్లతో ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని అచ్చంపేట నియోజకవర్గం లోని బంజారాలకు మనోధైర్యాన్ని కల్పించడం జరిగినది. దీనికి తోడుగా అచ్చంపేట నియోజకవర్గం లోని గిరిజన సేవా సంఘం మరియు ఉద్యోగ సంఘాలు మరియు ఇతర సంఘాలు కలిసి దేవస్థానం కట్టుకునే విధంగా కలిసిమెలిసి పనిచేయాలని తెలియజేయడం జరిగినది అదేవిధంగా గత ప్రభుత్వము సేవాలాల్ మహారాజ్ జయంతి కోసం ఒక కోటి రూపాయలు మాత్రమే విడుదల చేసేదని కానీ మన నల్లమల్ల ముద్దుబిడ్డ మన నియోజకవర్గానికి చెందిన స్థానికుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు కోట్ల రూపాయలను విడుదల చేశారని తెలియజేశారు అదేవిధంగా సేవాలాల్ జయంతిని అందరూ హాజరు అయ్యేవిధంగా ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఆప్షనల్ హాలిడేస్ ఇవ్వడం జరుగు కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్ దగ్గ నాయక్, మరియు ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రాజగోపాల్, గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ఎస్ బిచ్చ నాయక్ జడ్పిటిసి మంత్రి నాయక్, గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి, ధర్మానాయక్, మంగ్యా నాయక్, గిరిజన సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చత్రు నాయక్, కోశాధికారి నాగ నాయక్, ప్రచార కార్యదర్శి భరత్ నాయక్ , ఉపాధ్యక్షులు శంకర్ నాయక్, వస్రం నాయక్, గౌరవ సలహాదారులు శ్రీరామ్ నాయక్, కొర్ర హాథిరాం నాయక్, కే రాములు నాయక్, ఏం రాములు నాయక్, తిరుపతి నాయక్, జ్యోతి లాల్ నాయక్, నిరంజన్ నాయక్, రమేష్ నాయక్, శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# పొట్ట దశలో ఉన్న వరి పొలాలకు సాగునీరు అందించాలి

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు**

మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 19:

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో బోరు బావుల కింద ఎండిపోయిన పొలాలని పరిశీలిస్తున్న తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగి సమయంలో బోర్లలో బావులలో డిసెంబర్ జనవరిలో సాగునీరు ఆశాజనకంగా ఉండటంలో రైతులు వరి నాట్లు పెట్టినారు. రైతులు వర్షం పడకపోదా బోర్లలో నీళ్లు రావా అని ఆకాశం వైపు చూస్తా ఉన్నారు కాని ఇవాళ భూగర్భ జలాలు పూర్తిస్థాయిలో అడుగంటడం వలన బావులలో నీరు చుక్క లేదు. బోరు పోసే పరిస్థితి లేదు. ఇవాళ రైతులు పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదు. ఇప్పుడు మేము చూస్తున్న పొలం పొట్ట దశలో ఎండి పోయినది. రైతులు ఏం చేయాలో తెలియని పరిస్థితి. ఈ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి ఒక్క పది రోజుల పాటు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారా తడకమళ్ళ లాకు లా వరకు అన్ని కాలువల కు నీరు అందించి పొలాల ను కాపాడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ప్రజా ప్రతినిధుల మీద ఉందని వారన్నారు. సాగునీరు వరద కాలువల ద్వారా వదలని పక్షంలో ప్రభుత్వ అధికారులు అన్ని గ్రామాలు తిరిగి నష్టపోయిన రైతుల పొలాల ను పరిశీలన చేసి రైతులు పెట్టిన పెట్టుబడి ఇవ్వాలని వారన్నారు. కొన్ని ప్రాంతాలలో కౌలు రైతులు కౌలు చేసి పూర్తిస్థాయిలో పెట్టుబడి పెట్టి ఎండి పోయే పరిస్థితి ఉన్నది. ఆ రైతుల పరిస్థితి ఏం చేయాలో తెలియని దీనాస్థితిలో ఉన్నారు. ప్రభుత్వ అధికారులు కౌలు కు పొలాలు చేసి నష్టపోయిన రైతుల ను గుర్తించి వారికి కూడా నష్ట పరిహార ఇవ్వాలని వారన్నారు. లేనిపక్షంలో



రైతులను సమీకరణ చేసి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఆందోళన చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో నష్టపోయిన రైతు సంఘం నాయకులు గువ్వల వెంకటయ్య, అప్పనబోయిన పురుషోత్తం, ఆకిటి రామస్వామి, గువ్వల అంజయ్య, గువ్వల మట్టయ్య, దుండిగాల వెంకటయ్య, డి వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వెంకటరమణ కట్టు గాజులు బంగారపు షాపు ప్రారంభం



సినీనటి పూర్ణ, మాజీ స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా ప్రారంభం

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:

సికింద్రాబాద్ జనరల్ బజార్ లో ప్రముఖ సినీ నటి పూర్ణ తళుక్కుమన్నారు. మహంకాళి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయం సమీపంలో వెంకటరమణ కట్టు గాజులు అనే బంగారపు షాపును ప్రారంభించేందుకు ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ప్రముఖ వ్యాపారవేత్త త్రినాథ్, జగన్నాథ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ బంగారపు దుకాణాన్ని నటి వర్ధమాన నటి పూర్ణ తో పాటు మాజీ స్పీకర్ మధుసూదనా చారి తదితరులు విచ్చేసి దుకాణంలో ఉన్న వెరైటీ బంగారపు వస్తువులను పరిశీలించి, వాటి గురించి వివరించారు. ఈ సందర్భంగా నటి పూర్ణ,నిర్వాహకులు త్రినాథ్, జగన్నాథ్ మధుసూదనాచార్యులు మాట్లాడుతూ... ఈ షాపులో పొందు పరిచిన బంగారపు వస్తువులు ఒక గ్రామ్ బంగారం వస్తువులు, వెండి వస్తువులు అత్యంత చౌక ధరలతో వినియోగదారులకు అందే విధంగా ఏర్పాటు చేశామని, 500 రకాలకు పైగా డిజైన్స్ దుకాణంలో ఉంచామని కస్టమర్ కోరిక మేరకు ఆధునిక డిజైన్ రూపొందించి ఏర్పాటు చేశామన్నారు. వినియోగదారుల డిమాండ్ పెరగడంతో పాటు వారికి నచ్చిన విధంగా మేము వస్తువులు తయారు చేయడంతో కష్టమర్ల సంఖ్య క్రమంగా పెరుగుతుందని వారన్నారు. ఇది 5వ షాప్ అని క్రమక్రమంగా మరిన్ని షాపులను నగరంలో విస్తరించి వినియోగదాలకు సేవలందిస్తామని పేర్కొన్నారు. నటి పూర్ణ మాట్లాడుతూ... కన్నులు చదిరే విధంగా ప్రతి వారిని ఆకర్షించే విధంగా డిజైన్స్ ఉన్నాయని వినియోగదారులకు ప్రతి వస్తువు నచ్చుతుందన్నరు. వారి కోరికలకు అనుగుణంగా నగలను రూపొందించారని ఇలాంటి షాపు ప్రారంభించడం వల్ల తనకు ఎంతో సంతోషంగా ఉందని ఆమె చెప్పారు. తాను గుంటూరు కారం సినిమాలో ఒక పాటలో నటించిన సాంగ్ ఎంత హిట్ అయిందన్నీ, ఆ స్థాయిలో ఈ బంగారం షాపు హిట్ కావాలని పోరినట్లు ఆమె తెలిపారు.



# స్వర్గీయ సాయన్నకు ఘన నివాళి

**కంటోన్మెంట్ లో స్వర్గీయ సాయన్న మొదటి వర్ధంతి కార్యక్రమం**

**ఘననివాళి అర్పించిన, అధికారులు, ఎమ్మెల్యే లు, వివిధ పార్టీల నేతలు**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:



సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలందరి గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్న ప్రజా నాయకులు, దివంగత ఎమ్మెల్యే, స్వర్గీయ సాయన్న అని ఎమ్మెల్యే లాస్యనందిత కొనియాడారు. కంటోన్మెంట్ నియోజకవర్గానికి సాయన్న చేసిన సేవలను మరువలేమన్నారు. 5సార్లు ఎమ్మెల్యేగా గెలిచి కంటోన్మెంట్ నియోజకవర్గంపై సాయన్న చెరగని ముద్ర వేశారని ఎమ్మెల్యే లాస్యనందిత కీర్తించారు. ఈ మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం కారా నాలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో దివంగత ఎమ్మెల్యే సాయన్న మొదటి వర్ధంతి కార్యక్రమం జరిగింది. సాయన్న వర్ధంతి కార్యక్రమానికి ప్రముఖులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి, బీఆర్ఎస్ నేత భద్రారెడ్డి, కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్, మాజీ బోర్డు సభ్యులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, అనితా ప్రభాకర్, పాండు యాదవ్, లోకనాథం బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్ హాజరయ్యారు. స్వర్గీయ సాయన్న చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అలాగే సాయన్న మొదటి వర్ధంతి కార్యక్రమంలో పలు వార్డుల బీఆర్ఎస్ ప్రెసిడెంట్లు, పలువురు సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, సాయన్న గారి అభిమానులు, కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

# మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిపై కేసు నమోదు

నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ ఫిబ్రవరి 19:



నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండల పోలీస్ స్టేషన్ లో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. ఆదివారం సిర్సవాడలోని పాఠశాల ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ ఉల్లంఘించి న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిపై ప్రధానో పాధ్యాయుడు చాంద్ పాష ఫిర్యాదు మేరకు తాడూరు మండల పోలీసులు రెండు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# ఘనంగా దివంగత ఎమ్మెల్యే సాయన్న ప్రథమ వర్ధంతి వేడుకలు

**బోర్డు మాజీ సభ్యులు ప్యారసాని భాగ్యశ్రీ శ్యామ్ కుమార్ ల ఆధ్వర్యంలో పరిశుద్ధ కార్మికులకు బట్టలు పంపిణీ**





ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి, ఆదర్శంగా నిలిచిన దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న ఆశయాలను కొనసాగిస్తామని, బోర్డు మాజీ సభ్యులు ప్యారాసాని భాగ్య శ్రీ శ్యామ్ కుమార్ తెలిపారు. సోమవారం నాడు లాల్ బజార్ లోని బి.అర్.ఎస్ పార్టీ కార్యాలయంలో దివంగత ఎమ్మెల్యే సాయన్న ప్రథమ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్యారాసాని భాగ్య శ్రీ శ్యామ్ కుమార్ ఘనంగా సాయన్న చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి, పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు పారిశుద్ధ కార్మికులకు చీరలు, బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.అర్.ఎస్ పార్టీ నాయకులు... కార్యకర్తలు.. అభిమానులు.. పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దఫేదారులు గణేష్, శేఖర్, రుక్మయ్య, చిన్నన్న, పెరుమాళ్ నందు, పర్వేష్ ఖాన్, పాండు రంగన్, దుర్గా ప్రసాద్, ఉమేష్, సతీశ్, దప్పుల శేఖర్, సురేష్, లు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని ఎనిమిదో వార్డ్

**రోడ్లు పారుతున్న డ్రైనేజీ కాలువలు**

**దోమల బెడదతో విష జ్వరాలతో మంచం పడుతున్న చిన్నారులు**

**మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు**



నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ ఫిబ్రవరి 19: తెలంగాణ ఏర్పాటు తర్వాత గ్రామాలు అభివృద్ధి చేస్తామని ఆశలు రేకెత్తించారు. వారి ఆశలు నిరాశలయ్యాయి. నాగర్ కర్నూల్ జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని ఉయ్యాలవాడ ఎనిమిదో వార్డు కాలనీలో గత డెబ్బై ఏళ్లుగా ఏలాంటి అభివృద్ధి జరగలేదు. కాలనీలో మురుగు కాలువల నిర్మాణం లేదు. సీ సీ రోడ్లు లేవు. అని కాలనీవాసుల ఆవేదన వ్యక్తం చేశారు. మోటార్ సైకిళ్ళు పెద్ద వాహనాలు కాలనీలోకి రావాలంటే నానా తంటాలు పడాల్సిందే అన్నారు. డ్రైనేజీ కాలువలు లేక డ్రైనేజీ నీరు రోడ్ల వెంబడి ప్రవహించడంతో దుర్వాసన రావడం, దోమలు అధికంగా వ్యాప్తి చెందడంతో విష జ్వరాలు చిన్నపిల్లలకు అధికంగా వస్తున్నాయని వాపోయారు. మలేరియా డెంగ్యూ జ్వరాలతో చిన్నపిల్లలు బాధపడుతున్నారు. త్వరగా తమ సమస్యలను పరిష్కరించాలని నాగర్ కర్నూల్ కమిషనర్ సురేష్ బాబుకు శనివారం కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు.

## అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటాం...

### ఎస్సై ఎస్.కె నాగుల్ మీరా




(నేటి పోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,చింతకాని ఫిబ్రవరి 19:

చింతకాని మండలం పరిధిలోని చిన్నమండవ గ్రామంలో మున్నేటి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలపై ఉక్కు పాదం మోపుతామని ఎస్సై నాగుల్ మీరా అన్నారు..చిన్నమండవ సమీపంలోని మునేటి నుంచి ఇసుక అక్రమ తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.. ఇసుక తరలించే మునేటి ప్రాంతం ఎస్ఐ పరిశీలించి జెసిబి సహాయంతో గాడి కొట్టించడం జరిగింది..ప్రభుత్వా అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసినట్లు తెలిస్తే వారిపై కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఇసుక రవాణా చేయడానికి ఎవరైనా గాడి పూడ్చినట్లు తెలిస్తే చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అశోక్ పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి

### మాముళ్ల మత్తులో తెలుతున్న అధికారులు



తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 19:

సమయ పాలన పాటించడం లేదు సంక్షేమ హాస్టల్ వార్డెన్ల పైన చర్యలు తీసుకోవాలి అని ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ తొర్రూర్ మండల కమిటీ ఆద్వర్యంలో ఎ.వో నారాయణ మూర్తి గారికి వినతిపత్రం అందజేసినారు.. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. వార్డన్లు తమ ఇష్టారీతిగా వ్యవహరిస్తూ హజరు కాకున్న అంటెడెన్స్ వేసుకుంటున్నారని తెలిపారు. చాలా హస్టల్లో సరిగ్గా మెను చార్ట్ కూడా లేదు అని అన్నారు..వీరికి జిల్లా అధికారులు అండదండాలు ఉండడంలతో రెచ్చిపోతున్నారని అన్నారు. మండలంలోని హస్టల్లో ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించడం లేదు అని అన్నారు. మెను ప్రకారం భోజనం పెట్టకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు..తక్షణమే అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ,లేని యెడల పేద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సుమంత్ నాయకులు,చరణ్,మహేష్, సోని ,మహేష్ పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు బట్టి విక్రమార్క నిధులతో మంజూరైన సిసి రోడ్డుకు శంకుస్థాపన

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,ఎర్రుపాలెం ఫిబ్రవరి 19:

ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క నిధులతో మంజూరైన,సిసి రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు,మరియు నాయకులు,ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం ఎంపీపీ శిరీష,రాజుపాలెం ఎంపీటీసీ దోమందుల శామ్యూల్ వెంకటాపురం గ్రామ మాజీ సర్పంచ్ బొగ్గుల లక్ష్మీ మాజీ సొసైటీ అధ్యక్షులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండారు నరసింహారావు,య న్నం పిచ్చి రెడ్డి,శీలం శ్రీనివాస్ రెడ్డి ,శీలం వెంకటరామిరెడ్డి,బూసు పల్లి వెంకట రెడ్డి ,వెంకటాపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, కర్నాటి సుధాకర్ రెడ్డి, వేముల వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ ఎరుపాలెం మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ మేకల రమేష్, కొర్లపాటి శ్రీనివాసరావు, బొగ్గుల సత్యనారాయణ రెడ్డి, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, గవరాజు రాములు బూస్వల్లి వెంకటరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ ఎంపీటీసీ మరియు మాజీ సొసైటీ అధ్యక్షులు బొగ్గుల గోవర్ధన్



రెడ్డి మాట్లాడుతూ ఈ యొక్క రోడ్డు మంజూరు చేసినటువంటి మంత్రివర్యులు బట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.

## మెస్ చార్జీలు, పెండింగ్ ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

### బి.సీ యువజన సంఘం

### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 19:

తెలంగాణ రాష్ట్రంలో బి.సి, యస్.సి, యస్.టీ హాస్టల్ విద్యార్థుల మేస్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బి.సీ యువజన సంఘం సమావేశంలో బి.సీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు పెట్టింది హాస్టల్ విద్యార్థులకు మేస్ చార్జీలు పెంచుతా అని చెప్పి హామీ ఇచ్చి హామీ నిలబెట్టుకోలేని పరిస్థితి, గత కొంతకాలంగా హాస్టల్ విద్యార్థులకు మేస్ చార్జీలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు చాలీచాలని భోజనంతో కడుపు నింపుకునే పరిస్థితి ఏర్పడ్డది నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వమైన పేద విద్యార్థుల పక్షాన ఆలోచన చేసి గత పెండింగ్ బకాయిలను విడుదల చేసి పెరిగిన ధరల ప్రకారం విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని ఆయన అన్నారు.



అంతేకాక స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి ఎంతో మంది పేద విద్యార్థులు విద్యని అభ్యసించే వాళ్ళు గత కొంతకాలంగా కళాశాల విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో చాలామంది పేద విద్యార్థులు చదువులకు దూరమైన పరిస్థితి ఏర్పడదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలను అలాగే హాస్టల్ విద్యార్థుల మేస్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమం లో పోలగాని వెంకటేష్ గౌడ్, ఆర్లపూడి శ్రీనివాస్, చిలకల మురళి యాదవ్, రాయించు నరసింహ, నరేష్, గంగాధర్, రాము గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మకళ్ళులో మురికి కాలువల కంపు...

### గ్రామంలో ఎక్కడ చూసినా దుర్గంధ వాసన

### కాలువల్లో ఎక్కడపడితే అక్కడ పేరుకు పోయిన చెత్తాచెదారం

బొమ్మకల్ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 19:

మాడుగులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామపంచాయితీ లో సర్పంచుల పదవీకాలం ముగిసినప్పటి నుండి గ్రామంలో ఎలాంటి పనులను గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. సీజన్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయతీ వారు గ్రామంలో మురికి కాల్వలను తీయకపోవడంతో దోమల బెడద ఎక్కువగా ఉండటం వల్ల గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో మురికి కాలువలలో చెత్తాచెదారం పేరుకుపోవడం వల్ల మురికి కాలువలు ఎక్కడికక్కడ జామ్ అవ్వటం వల్ల దోమలు అధికమై గ్రామంలో సీజన్ వ్యాధుల వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారని, అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు అంటున్నారు. సర్పంచ్ల పదవీకాలం ముగిసిన నాటినుండి ఇప్పటివరకు ఎలాంటి పిచికారి మందులు కానీ కాల్వల్లో బ్లీచింగ్ పౌడర్ గాని ఎలాంటి శుభ్రతను పాటించడం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. చిన్నపిల్లల్లో మొదలుకొని పెద్దల వరకు జ్వరాలతో బాధపడుతున్నారని



ప్రాణం గుప్పెట్లో పెట్టుకొని ఎప్పుడు ఏమవుతుందో అని భయంతో గ్రామ ప్రజలు ఉంటున్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామంలో పర్యటించి కాలువల్లో పిచికారి చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సీజన్ వాదుల దృశ్య గ్రామ ప్రజలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## రాష్ట్రీయ శ్రీ రామ్ సేన ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

నల్గొండ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 19:



రాష్ట్రీయ శ్రీ రామ్ సేన ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నల్గొండ పట్టణంలో గల శివాజీ నగర్ సెంటర్ లో శివాజీ విగ్రహం వద్ద ఉదయం 11:00 గంటల కు పూలమాలలు వేసి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరుగింది. అదేవిధంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రీయ శ్రీ రామ్ సేన వ్యవస్థాపక జాతీయఅధ్యక్షులు జల్లెల గోవర్ధన్ యాదవ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఈ రోజు భారతదేశంలో ఉన్నటువంటి యువత పెడదారి పడుతుంన్న సందర్భంలో శివాజీ మహారాజు లాంటి వారి చరిత్రని చదవాలని భారత రామాయణ భాగవతాలను చదివి ధర్మం పట్ల దేశం పట్ల తల్లిదండ్రుల పట్ల గౌరవించే విధంగా తయారు కావాలని దేశాన్ని ధర్మాన్ని కాపాడవలిసినా బాధ్యత యువతపై ఉందని జాతీయ భావాన్ని అలవరుచుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొత్త లింగస్వామి, లింగస్వామి, చింత హరి ప్రసాద్, కొత్త రాములు, స్వామి, గణేష్, శాంతి స్వరూప్, మరియు హిందూ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా చింతకాయల సతీష్ యాదవ్

మాడుగులపల్లి (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 19:



మాడుగులపల్లి మండలం కల్వలపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతకాయల సతీష్ యాదవ్ను, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, మిర్యాలగూడ యం.యల్.ఏ బత్తుల లక్ష్మా రెడ్డి ల సహకారం తో మాడుగులపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందచేశారు, ఈ నియామకానికి సహకరించిన, డి.సీ.సీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, తమ్మడ బోయిన అర్జున్, రావు ఎల్లారెడ్డి లకు కల్వలపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేసాని ప్రభాకర్ రావు, తిరుగుడు సోమయ్య, ఉప్పునూతల నాగరాజు, కేసాని రాజు, చింతకాయల నాగరాజు, చిట్యాల యల్లయ్య లకు, ప్రత్యేక ధన్యవాదములు తెలియ చేశారు. ఈ సందర్బంగా సతీష్ మాట్లాడుతూ ఈ బాధ్యతతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, కల్వలపాలెం గ్రామంలో పార్టీ అభివృద్ధి కి నావంతు కృషి చేస్తానని తెలిపారు.